దివ్యాంగుల పింఛన్‌ను వెంటనే పెంచాలి

కీసరలో ఆర్డీవో సైదులుకు వినతిపత్రాన్ని అందిస్తున్న ఎన్‌పీఆర్‌డీ అధ్యక్షులు కె. వెంకట్, కమిటీ సభ్యులు,దివ్యాంగులు

- ఆర్డీవో కార్యాలయం ఎదుట దివ్యాంగుల దీక్ష
- ఆర్డీవోకు వినతి
- కాలయాపనపై ఆగ్రహం

కీసర, నవంబర్ 30: దివ్యాంగుల పింఛన్‌ను వెంటనే పెంచాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షులు కె. వెంకట్ డిమాండ్ చేశారు. ఎన్నికల్లో దివ్యాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్‌పీఆర్‌డీ జిల్లా కమిటీ పిలుపుమేరకు శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కె. వెంకట్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దివ్యాంగులకు పింఛన్ రూ.6000వేల వరకు పెంచుతామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పింఛన్ పెంచకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, దివ్యాంగులకు పింఛన్ ఇవ్వకుండా కమీషన్ వచ్చే ప్రాజెక్ట్‌ల కోసం లక్షల కోట్ల రూపాయలు ఏ విధంగా కేటాయిస్తున్నారని మండిపడ్డారు. కొత్త పింఛన్ మంజూరు కోసం 24.85లక్షల మంది ఎదురు చూస్తున్నారన్నారు. వికలాంగుల కోసం గత ప్రభుత్వం 34 జీవో ఇచ్చి ప్రత్యేక శాఖను కేటాయించిందని అన్నారు. ఆ జీవోను ఎందుకు అమలు చేయడం లేదని, 33 జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వికలాంగుల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బ్యాక్‌లాగ్ పోస్టుల కోసం ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేయాలని కోరారు. జిల్లా కేంద్రాల్లో నిరుద్యోగ వికలాంగుల కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం కీసరలో ఆర్డీవో సైదులుకు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సుల్తాన్, రమేశ్, జిల్లా కమిటీ నాయకులు బేగం, రమేశ్, శివ, మల్లేశ్, లక్ష్మీపతి, బాలయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

లక్ష్మీప్రసన్నకు ఎమ్మెల్యే నివాళి



లక్ష్మీప్రసన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, నవంబర్ 30: ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు గడ్డం రవికుమార్ సతీమణి గడ్డం లక్ష్మీప్రసన్న మొదటి వర్ధంతి కార్యక్రమం శనివారం నిర్వహించారు. రామంతాపూర్ శ్రీనివాసపురం కాలనీలో జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్‌పార్టీ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి హాజరై లక్ష్మీప్రసన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావనీరెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సంపత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే విద్యార్థుల మృతి

ఎస్ఎఫ్ఐ, ఏఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ

ఘట్‌కేసర్ రూరల్,నవంబర్ 30: ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఫుడ్ పాయిజన్‌తో 51 మంది విద్యార్థులు మృతి చెందారని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. ఘట్‌కేసర్ మండల పరిధిలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్‌పాయిజన్ పునరావృతం అవడంతో వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు శనివారం బంద్ పాటించారు. ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేసి పట్టణం లోని ఆర్టీసీ బస్ స్టేషన్ నుంచి స్థానిక అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. గత సంవత్సర కాలంగా రాష్ట్రంలో 51 మంది విద్యార్థులు మృతి చెందటం బాధాకరమన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించలేని దౌర్భాగ్య స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకుని విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి మెస్ చార్జీలు పెంచి నాణ్యమైన భోజనాన్ని అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అనిల్, ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు మహేష్, నాయకులు భాను, శివన్, సంతోష్, మంజూర్, అమీర్,ఇమ్రాన్‌పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు

మౌలిక వసతులు కల్పిస్తాం

డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ బండా రాజును సన్మానిస్తున్న లెక్చరర్లు

మల్కాజిగిరి, నవంబర్ 30: విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తామని మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు అన్నారు. శనివారం వాజ్‌పేయినగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ బండి రాజు బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఆయనను లెక్చరర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బ్రిజేష్, డాక్టర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని కాలనీల్లో అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం

13వ వార్డులో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 30: అన్ని కాలనీల్లో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీలో రూ. 7.5లక్షలతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులను శనివారం చైర్మన్ ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సబితాఆంజనేయులుగౌడ్, బీఆర్ఎస్ నాయకులు అంజనేయులుగౌడ్(అంజన్న), కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

ఉప్పల్, నవంబర్ 30: భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) జిల్లా 3వ మహాసభల పోస్టర్‌ను శనివారం ఉప్పల్ బీరప్పగడ్డలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. కుత్బుల్లాపూర్ ప్రగతినగర్‌లో ఈనెల 7, 8 తేదీలలో నిర్వహించే సభలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు వినోద, సర్కిల్ కార్యదర్శి వెంకన్న, సభ్యులు నాగరాజు, పెద్ద స్వామి, వెంకటేశ్వర్లు, పద్మ, ఉర్మిళ, ఉపేందర్, భీష్మాచారి పాల్గొన్నారు.

టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్‌గా వెంకట్‌రెడ్డి

వంగేటి వెంకట్‌రెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కీసర, నవంబర్ 30:మేడ్చల్ జిల్లా టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్‌గా యాద్గార్‌పల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు వంగేటి వెంకట్‌రెడ్డి ఎన్నికయ్యారు. 52 సంవత్సరాల చరిత్ర కల్గిన సొసైటీ ఎన్నికలను శనివారం నిర్వహించారు. తెలంగాణ కో-ఆపరేటివ్ నిబంధనల ప్రకారం ఈ ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో చైర్మన్‌తో పాటు ఇతర కార్యవర్గంను ఎన్నుకున్నారు. ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు.

అవినీతి రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలి

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 30: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి లింగాపూర్‌లో ఘనపూర్ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారుల, ప్రజా ప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అవినీతి రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్, మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, అనిత, నర్సింహ, గోవర్ధన్, పవర్ గ్రిడ్ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన మాజీ ఎంపీపీ

గాయపడ్డ యువకుడిని దవాఖానకు తరలిస్తున్న మాజీ ఎంపీపీ

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 30: రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ యువకుడిని దవాఖానకు తరలించి ఎంపీపీ సుదర్శన్ రెడ్డి మరో సారి తన మానవత్వాని చాటుకున్నాడు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని జాతీయ రహదారిపై యాదాద్రి జిల్లా కొండమడుగు గ్రామానికి చెందిన సాయి బైక్‌పై వెళుతూ ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. అటుగా వెళుతున్న మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి గమనించి వెంటనే ఆ యువకున్ని తన కారులో ఎక్కించుకుని స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స నిమిత్తం చేర్పించారు. అనంతరం వారి తల్లిదండ్రులకు సమాచారం అందించాడు. దవఖానాకు చేరుకున్న యువకుడి తల్లిదండ్రులు సుదర్శన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

చెక్కును లబ్ధిదారుడికి అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

పేదల ఆరోగ్యానికి భరోసా సీఎంఆర్ఎఫ్

మల్కాజిగిరి, నవంబర్ 30: పేదల ఆరోగ్యానికి భరోసా సీఎం సహాయ నిధి అని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు.కార్యక్రమంలో నాయకులు అంజయ్య, జీకే.హన్మంతరావు, ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్ యాదవసంఘం నూతన కమిటీ ఎన్నిక

బోడుప్పల్, నవంబర్30: బోడుప్పల్ నగరపాలక సంస్థ యాదవసంఘం ఈస్ట్ అధ్యక్షులుగా కొండా ఐలయ్యయాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. శనివారం జరిగిన యాదవసంఘం సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఐలయ్యయాదవ్, కార్యదర్శిగా సురేష్‌కుమార్ కుమార్‌ను ఎన్నుకున్నారు. అనంతరం శ్రీవెంకటేశ్వరశివాంజనేయ స్వామి ఆలయలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రతాపరెడ్డి, గణేష్, సత్యనారాయణ, బాలాజీరావు, మల్లేశ్‌యాదవ్, రమేశ్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, శ్యాంకుమార్, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్టలో భక్తుల కోలాహలం

చీర్యాల్ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమానికి క్యూలైన్లలో వస్తున్న భక్తులు

కీసరగుట్టలోని శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు

స్వామివారి దర్శనం కోసం విచ్చేస్తున్న భక్తులు

కీసర, నవంబర్ 30: కార్తీకమాసోత్సవంలో భాగంగా కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయానికి శనివారం భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే భక్తులు గర్భాలయంలోని మూలవిరాట్‌స్వామివారికి తేనె, ఆవుపాలు, పంచామృతంతో ప్రత్యేక మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. భక్తులు క్యూలైన్లలో వేచిఉండి స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు రాజగోపురం ముందున్న శివలింగాలను దర్శించుకొని పాలు, నెయ్యిలతో అభిషేకాలను నిర్వహించుకున్నారు. అదేవిధంగా శనివారం చీర్యాల్‌లోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో భక్తులకు ఆలయం తరుపున అన్నదానంచేశారు. స్వామివారికి దర్శనం కోసం భక్తులు భారీగా బారులు తీరారు.

నేడుబంగారుమైసమ్మ ఆలయం వద్ద అన్నదానం

కీసరలోని శ్రీ బంగారుమైసమ్మ ఆలయం వద్ద ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆలయ చైర్మన్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి కుంటోల్ల సత్యనారాయణలు ఒక ప్రకటనలో తెలిపారు.

బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యే వరకు రిలే నిరాహార దీక్షలు

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 30: ఘట్‌కేసర్‌లో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యే వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని ఘట్‌కేసర్ ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణంలో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణం ఆగిపోవటం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బ్రిడ్జి నిర్మాణ కాంట్రాక్టర్‌కు ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవటం వల్లే బ్రిడ్జి నిర్మాణం ఆగిపోయిందన్నారు. దీంతో రవాణా సౌకర్యం లేక కిలో మీటర్‌కు పైగా నడుచుకుంటు వెళుతూ బస్సులు ఎక్కాల్సి వస్తుందన్నారు. పట్టణ ప్రజలతో పాటు ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యే వరకు నేటి నుంచి రిలేనిరాహార దీక్షలను చేపట్టనున్నట్లు తెలిపారు.

లారీ నుంచి డీజిల్ లీక్.. రోడ్డుపై జారిపడిన వాహనదారులు

కీసర: లారీ నుంచి డీజిల్ లీక్ కావడంతో వాహనదారులు రోడ్డుపై కిందపడిపోయారు. ఈ ఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈసీఐఎల్ నుంచి కీసర రోడ్డు మార్గంలో నాగారం రోడ్డు మార్గంలో ఓ లారీ నుంచి డీజిల్ లీకై రోడ్డుపై పారింద. దీంతో అటుగా వచ్చిన వాహనదారులు ఒక్కసారిగా జారి కింద పడిపోయారు.

కాలనీలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

దుండిగల్,నవంబర్30: కాలనీలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని డీ.పోచంపల్లి సురక్ష గ్రీన్ మెడోస్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తమ కాలనీలో నెలకొన్న మౌళిక వసతులైన రోడ్ల నిర్మాణం మంజీరా నీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి గత పదేండ్లకాలంలో కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పరిచామని,పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కొత్త కాలనీలు వెలుస్తున్నాయని,రానున్న రోజుల్లోనూ నియోజకవర్గాన్ని బృహత్ ప్రణాళికతో మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సురక్ష గ్రీన్ మెడోస్ సంక్షేమ సంఘం సభ్యులు ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

దుండిగల్,నవంబర్30: విద్యార్థులు అన్ని క్రీడా పోటీల్లో రాణించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత,దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేటలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఇటీవల నిర్వహించిన స్పోర్ట్స్,గేమ్స్‌ల్లో గెలుపొందిన విజేతలకు శనివారం బహుమతులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్‌కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు,మెమొంటోలను ప్రధానం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయికి వెళ్ళాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బౌరంపేట పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డి,కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు బెంబడి బుచ్చిరెడ్డి,మురళి యాదవ్,విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

కీసర, నవంబర్ 30: తత్వమసి సేవా సమాజం ఆధ్వర్యంలో చీర్యాల్‌లో శనివారం 18 పడులతో అయ్యప్ప మహాపడిపూజను ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన అయ్యప్ప స్వాములు తరలివచ్చారు.దీంతో భక్తులతో కోలహలంగా మారింది. అయ్యప్ప పూజలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు.

యుకే కళాశాలలో రాష్ట్రీయ సర్వేక్షన్‌పై ఓరియంటేషన్

ఓరియంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న డీఈఓ విజయకుమారి

కీసర, నవంబర్ 30: ఫరాక్ రాష్ట్రీయ 2024సర్వేక్షన్ ఓరియంటేషన్ ఆఫ్ మాస్టర్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని గోధుమకుంటలోని యుకే బీఎడ్ కళాశాలలో నిర్వహించారు. మూడు సంవత్సరాల ఒకసారి దేశ వ్యాప్తంగా నేచరల్ అచీవ్‌మెంట్ సర్వే కార్యక్రమం జరుగుతుంది. ఈ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నది. కాగా శనివారం డీఈఓ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు గోధుమకుంటలోని యుకే కళాశాల్లో శిక్షణ కార్యక్రమ నిర్వహించారు. 3,6,9 తరగతుల విద్యార్థుల పరిజ్ఞానాన్ని లెక్కించడానికి దేశవ్యాప్తంగా 88 పాఠశాలను ఎంపిక చేసి 23లక్షల విద్యార్థులను పరీక్షిస్తారు. ఇందులో భాగంగా శనివారం 200 మంది విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ రవీందర్‌రాజ్, డీసీఈబీ ఎ. సురేశ్, కీసర మండల ఎంఈఓ శశిధర్, డీఎల్ఎంటీ డి. వేణు, సీబీఎస్‌సీ డీఎల్‌సీ కృష్ణప్రసాదవ్, యుకే కళాశాల ప్రిన్సిపాల్ సురేంద్రవర్మ, హోలీట్రోనిటీ, సెయింట్ ఆంజెల్స్ కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

దమ్మాయిగూడ అభివృద్ధికి మరిన్ని నిధులు

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీతశ్రీకాంత్‌గౌడ్

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 30: దమ్మాయిగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీతశ్రీకాంత్‌గౌడ్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం చైర్‌పర్సన్ అధ్యక్షతన సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. శాంక్ ఎన్‌క్లవ్‌లో ఇంకుడు గుంతల ఏర్పాటుకు రూ. 5 లక్షలు, పారిశుధ్య సామగ్రి, బ్లీచింగ్ కొనుగోలుకు రూ. 6లక్షల 38 వేలు, ట్రాక్టర్, ఆటోల రిపేరుకు రూ. 5 లక్షలు, కీసర ప్రభుత్వ దవాఖాన ఆవరణలో మరమ్మతుల పనులకు రూ.5 లక్షలు, పలు అభివృద్ధి పనులకు రూ.8లక్షల నిధులు, మొత్తం 29.38లక్షలు కేటాయిస్తు తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, కమిషనర్ నాగమణి, డీఈ బాలమురళి, మేనేజర్ వెంకటేష్, కౌన్సిలర్లు నానునాయక్,సుజాత, వెంకటేష్, సురేఖ,వెంకటేష్,స్వప్న,సరిత, అనురాధ,రమేష్‌గౌడ్,నర్సింహారెడ్డి,శ్రీహరిగౌడ్, కో-ఆప్షన్ సభ్యులురజిని, వహిదాబేగం,అధికారులు ప్రభు, సిబ్బందిపాల్గొన్నారు.

ఎంఫార్మసీ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 30: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఫార్మసీ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఫార్మసీ (పీసీఐ) రెండో సెమిస్టర్ మెయిన్, మొదటి, రెండు, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈ నెల 7వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం గ్రేటర్ అధ్యక్షుడిగా భిక్షపతిచారి

నియామకపత్రం అందుకుంటున్న భిక్షపతిచారి

ఉప్పల్, నవంబర్ 30: విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా రామంతాపూర్‌కు చెందిన పబ్బొజు భిక్షపతిచారి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వేములవాడ మదన్‌మోహన్‌చారి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భిక్షపతిచారి మాట్లాడుతూ విశ్వకర్మ సంఘం బలోపేతానికి తనవంతు తోడ్పాటు అందిస్తామన్నారు. అన్ని డివిజన్లలో కమిటీలను పూర్తిచేసి, జిల్లా సదస్సును నిర్వహిస్తామన్నారు. ఈ మేరకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడిగా మహేందర్

నూతన సంఘం కమిటీ సభ్యులతో సంఘం నేతలు

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 30: కీసర మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా చిందం మహేందర్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.శనివారం నాగారం పట్టణంలో నిర్వహించిన మున్నూరుకాపు సమావేశంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ప్రధానకార్యదర్శిగా వెంకటేశ్వరరావు, కోశాధికారిగా రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వ్యవస్థాపక అధ్యక్షులు సురేష్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా శ్రీనివాస్, గౌరవఅధ్యక్షులు వెంకన్న, శ్రీధర్, క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ వెంకటేశ్వర్లు, కో-కన్వీనర్ విష్ణు,ముత్తన్న, ముఖ్యసలహాదారులు శ్రీనివాస్,కనుకయ్య రాజన్న, రవి, ఆంజనేయులు, వెంకన్న, లక్ష్మణ్, శ్రీనివాస్, సంతోష్, ఉపాధ్యక్షులు నరేష్,వీరేష్, భాస్కర్, శ్రీనివాస్, సుధాకర్, వెంకటేష్, కమలాకర్, కృష్ణప్రసాద్, అనిల్, శ్రీకాంత్,రాజయ్య,రాంనరసయ్య,మహేందర్, కృష్ణ, రాము,రాజు, నరేందర్,వీరేశం,రమేష్,నరసయ్య,రాజలింగం,అభిరామ్, రాజు,శంకర్, కార్యవర్గ సభ్యులుగా నరేష్, సుధాకర్, రమేష్,మురళి, నవీన్,శ్రీనివాస్,నాగరాజు,నాగేశ్వరరావు,ప్రభాకర్,చంద్రశేఖర్,శివ,రాజు,శరత్,మహేందర్,రాము,శ్రీనివాస్,వెంకటేష్,శ్రీనివాస్,ఆదినారాయణ, మల్లేష్, తదితరులతో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం నాయకులు,పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

ఉప్పల్: దళిత జన కార్మిక విభాగం ఆధ్వర్యంలో నాచారంలోని వెస్లీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం నోటు పుస్తకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దళిత జన సమితి రాష్ట్ర వర్కింగ్ ప్ర